ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల జిల్లా వార్తలు

5★★

మంగళవారం 6 ఫిబ్రవరి 2024

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం 8లో..

మున్సిపల్ కార్యాలయ ముట్టడి విజయవంతం 8లో..

'ఆదర్శం'గా నిలిచేందుకు..

- రేపటి నుంచి 15 వరకు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు
- సమస్యల గుర్తింపు...పరిష్కారంపై దృష్టి
- 15వ ఆర్థిక సంఘం నిధులతో కార్యక్రమాలకు ప్రణాళిక
- పనితీరు ఆధారంగా ఉత్తమ పంచాయతీల ఎంపిక



జగిత్యాల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదర్శ పంచాయతీలను రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. గ్రామ పంచాయతీ లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమా లను నిర్వహిస్తోంది. ప్రతి పల్లెను పరిశుభ్రంగా మార్చాలనే ఉద్దేశంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్ర మాల నిర్వహణకు సన్నాహాలు చేస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్యం, ఇతర పనులను చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించింది.

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టనున్నారు. సర్పంచుల పదవీ కాలం పూర్తవడంతో వారి స్థానంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు ఈ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. మారుమూల గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాల వరకు 15వ ఆర్థిక సంఘ నిధులతో ఈ కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. వీటిల్లో గ్రామ యువత, మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు స్వచ్ఛంద సంస్థలను బాగస్వామ్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా హైద్రాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై దిశ నిర్దేశం చేశారు.

ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి..

జిల్లాలోని గ్రామాలను ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లాలోని 380 గ్రామ పంచాయతీల్లో వారం పాటు చేపట్టే ఈ కార్యక్రమాల్లో తొలి రోజు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీగా కార్యాచరణ రూపొందించి వారంలో ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సూచించారు. రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చూసేలా దిశానిర్దేశం చేశారు. పారిశుధ్య కార్యక్రమాల చివరి రోజు పండగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు చేపట్టేలా ఉత్తర్వులు జారీ చేశారు. పనితీరు ఆధారంగా ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందించనున్నారు.

వేధిస్తున్న కార్మికుల కొరత...

వారం పాటు చేపట్టే కార్యక్రమాల్లో కార్మికులు కీలకపాత్ర పోషించాల్సి ఉంది. కానీ జిల్లా వ్యాప్తంగా పంచాయతీల్లో కొరత వేధిస్తోంది. మేజర్, పెద్ద పంచాయతీల్లో సిబ్బంది కొరత అధికంగా ఉంది. దీనికి తోడు ఇటీవల పంచాయతీ పాలక వర్గాల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల భాగస్వామ్యం కరువవడం, ప్రత్యేకాధికారులకు గ్రామంపై సంపూర్ణ అవగాహన లేకపోవడం వంటి సమస్యలు ఎదురు కానున్నాయి. దీంతో ఆయా పంచాయతీల్లో ఈ కార్యక్రమాల నిర్వహణ కత్తిమీద సాములా మారనుంది. రోజుకో కార్యక్రమం చొప్పున గ్రామ మొత్తం ఒకే రోజులో పూర్తి చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి అధికమవుతుంది. వారం రోజుల పాటు అదనపు కూలీలను తీసుకుని పనులు చేపడితే లక్ష్యం చేరే అవకాశం ఉంటుంది.

ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం...

జిల్లాలోని ప్రతి ఇంట్లో భవనాలలో ఇంకుడు గుంతలను నిర్మించుకునే విధంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో అధికారులు చర్యలు తీసుకోనున్నారు. గ్రామాలలో శానిటేషన్, క్లోరినేషన్, పన్ను వసూల్లు, చెత్త సేకరణ తదితర కార్యక్రమాలతో పాటు ఇంకుడు గుంతల నిర్మాణంపై దృష్టి సారించనున్నారు. వచ్చే వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోరు బావులను అద్దెకు తీసుకొని నీటి సరాఫరా చేయడం వంటివి నిర్వహించనున్నారు. గ్రామంలో తాగునీటి కనెక్షన్లు గల ఇళ్ల సంఖ్య, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇళ్లు గుర్తించనున్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మతు పనులు, మంచి నీటి సరఫరా పనులు చేపట్టనున్నారు.

ప్రత్యేక కార్యక్రమాలు ఇలా..

పల్లెల్లో రోజు రహదారుల శుభ్రం, అన్ని మురుగు కాలువల్లో పూడిక తీయుట, ఇతర చిన్న కాల్వలు పూడ్చి, నీరు నిల్వకుండా చూసుకోవాలి. గ్రామ పంచాయతీలోని అన్ని వీధుల్లో గుంతలు పూడ్చుట, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్ స్థలాలు, బస్ స్టాప్‌లు, ఇతర అన్ని ప్రభుత్వ సంస్థలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఖాళీగా ఉన్న ప్లాట్ల శుభ్రం, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, భవనాలు తొలగింపు చే యడం, పాడు బడిన బావుల పూడ్చుట, ఉపయోగంలో లేని బోరు బావుల మూసివేత, మురుగు కాల్వల్లో, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయుట, యాంటీ లార్వా రసాయనాలు, వీధుల్లో దోమల మందు పిచికారి తదితర పనులను ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో చేపట్టనున్నారు. గ్రామ పంచాయతీలో గల అన్ని ఇళ్లలో శుక్రవారం డ్రైడేగా పాటించాలని మార్గ దర్శకాల్లో ప్రభుత్వం సూచించింది.

పకడ్బందీగా ప్రత్యేక పారిశుధ్యం నిర్వహిస్తాం

దేవరాజ్, జిల్లా పంచాయతీ అధికారి



జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వారం రోజుల పాటు పకడ్బందీగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తాము. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలను నిర్వహించి పంచాయతీలను ఆదర్శవంతంగా తయారు చేయడానికి కృషి చేస్తాము. ఇందులో స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యులను చేయనున్నాం.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



పోలీస్ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 5 :ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రెంజ్‌లో సోమవారం ఫైరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఎస్పీ పరిశీలించి శిక్షణలో పాల్గొని మాట్లాడారు. పోలీస్ అధికారులు అధునాతన టెక్నాలజీతో పాటు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇలాంటి శిక్షణలు వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు, భీంరావు, డీఎస్పీలు వెంకట స్వామి, రవీంద్రరెడ్డి, రవీంద్ర కుమార్, రంగా రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, జానిమియా ఉన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేస్తున్న ఆర్‌పీలు

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 5 : మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో సోమవారం మెప్మా రిసోర్స్ పర్సన్లు తమ సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారిత బలోపేతమైతేనే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. వైఎస్సార్ హయాంలో మహిళా సంఘాల సభ్యులకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అండగా నిలిచారన్నారు. రిసోర్స్ పర్సన్లకు సంబంధించి పెండింగ్ వేతనాలు విడుదలకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఏప్రిల్ అనంతరం నెలకు రూ. 10 వేల గౌరవ వేతనాలు అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. పట్టణంలో ఉన్న మెప్మా భవనాన్ని తిరిగి మెప్మాకే అప్పగించేలా ప్రభుత్వానికి నివేదికలు పంపుతామన్నారు. అనంతరం ఆర్‌పీలు తమ డియాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్సీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత ఉన్నారు.

'టెట్ సమస్యను సత్వరమే పరిష్కరించాలి'

ధర్మపురి, ఫిబ్రవరి 5: టెట్ సమస్యను సత్వరమే పరిష్కరించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుక్కోవెల శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం పర్యటించి ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్స్ సమీక్షించాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, డీఏ, అరియర్స్ వెంటనే మంజూరు చేసి, విద్యాభివృద్ధి కోసం తరగతికి ఒక టీచర్‌ను నియమించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. పదోన్నతులు చేపట్టాలని, 5 శాతం ఐఆర్‌ను రివైస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ తాటిపాముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పీవీ ప్రసాద్, జిల్లా ఆడిట్ కన్వీనర్ దాసరి జయంత్ కుమార్ పాల్గొన్నారు.

భక్తురాలి బ్యాగ్ అప్పగింత

మల్యాల, ఫిబ్రవరి 5: కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు తన హ్యాండ్‌బ్యాగ్ పోగొట్టుకోగా పోలీసులు అప్పగించారు. వరంగల్‌కు చెందిన సుస్మిత అనే భక్తురాలు అంజన్న దర్శనం అనంతరం గుడిలో బ్యాగ్ మరచిపోయింది. దీంతో అక్కడి పోలీస్ అవుట్‌పోస్టు ఏఎస్సై చిలుక శ్రీనివాస్ మైక్ ద్వారా అనౌన్స్ చేసి బ్యాగ్‌ను వెతికి పట్టుకున్నారు. అనంతరం భక్తురాలికి అప్పగించారు. అందులో రూ.1440 నగదుతో పాటు, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు తదితర ఉన్నట్లు ఏఎస్సై తెలిపారు.

ఎస్సై మానవత్వం

మల్యాల, ఫిబ్రవరి 5: బైక్‌పై నుంచి పడిన ఓ మహిళను చికిత్స కోసం మల్యాల ఎస్సై అశోక్ తన పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని నూకపల్లి శివారులో గల డీఈడీ కళాశాల వద్ద సోమవారం ద్విచక్రవాహనంపై నుంచి మహిళ కింద పడింది. అటు వైపు వెలుతున్న ఎస్సై గమనించి తాగు నీరందించి ఆసుపత్రికి ద్విచక్రవాహనంపై తరలించేందుకు ప్రయత్నించగా ఆమె వాహనం ఎక్కలేని పరిస్థితి ఉండడంతో తన వాహనంలోనే మల్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో ఎస్సైని పలువురు అభినందించారు.

'ప్రజావాణి'కి అధికారులు సక్రమంగా హాజరుకావాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సక్రమంగా హాజరుకావాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 46 దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమానికి ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బంది హాజరువుతు న్నట్లు గమనించామన్నారు. ఇకముందు జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. భూ సమస్యలు, గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పించన్ల మంజూరు తదితర అంశాలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు అయిదు విడతల్లో 90 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఇందులో 58 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి జవాబు సమర్పించారని, మిగితావి పరిశీలనలో ఉన్నాయన్నారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ఆర్జీలపై తీసుకున్న చర్యలు సైతం నమోదు చేయాలని సూచించారు.

● ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి

జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్‌పోర్టు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల కింద కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. రానున్న సమ్మక్క, సారక్క జాతరకు జిల్లా నుంచి వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సులను నడిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేశ్, కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

'కుల సంఘాల అభివృద్ధికి పెద్దపీట'

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 5 : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు పెద్దపీట వేసేలా సీఎం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఉప్పరి పేటలో ఉన్న పలు కుల సంఘాల నాయకులతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఉప్పరి పేటలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యాదవ సంఘ భవనం ఎదుట సీసీ రోడ్డు నిర్మాణానికి, నూతన హనుమాన్ దేవాలయ నిర్మాణానికి, దగ్గులమ్మ గుడి రహదారి నిర్మాణానికి రూ. 15 లక్షల నిధులు మంజూరుకి తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం చింత కుంట చెరువు మత్తడి నుంచి గంజ్ నాలా వరకు శాశ్వత డ్రైనేజీ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ కుల సంఘాల నాయకులు, మాజీ కౌన్సిలర్లు అల్లాల సరిత రమేష్‌రావు, గాజుల రాజేందర్ ఉన్నారు.



కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జీవన్ రెడ్డి

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

రాయికల్: గ్రామాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో ఇటీవల వర్షాలకు కోతకు గురైన రోడ్డు, కల్వర్టు పనులను సోమవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అయోధ్య గ్రామంలోని శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. రామాలయానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆలయంలో ప్రత్యేకంగా సీసీ బెడ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ డీఈ మిలింద్, ఏఈ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 5 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి అన్నారు. జయ జయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా మార్చడాన్ని హర్షిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రముఖ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా ఎంపిక చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం తెంగాణకే గర్వకారణమన్నారు. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజా ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు గెలవబోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, నాయకులు గాజుల రాజేందర్, కల్లెపల్లి దుర్గయ్య, గుండ మధు, కమటాల శ్రీనివాస్, భీరం రాజేష్, రవీందర్ రెడ్డి,శేఖర్, రాంప్రసాద్ శర్మ, గంగారెడ్డి, పూర్ణచందర్ రెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

PUBLIC NOTICE

This is to inform to the public at large that our Corporation proposed to sanction a Term Loan of Rs.95.00 lakhs (Rupees Ninty Five Lakhs Only) to **M/s. Thirumala Borewells, represented by its Sole proprietary concern Smt. Vanarasi Mallavva** to acquire inwell 6 1/2 bore well rig and vehicle situated at H.No.1-5-209/1/1, Budiga Jangala Colony, Jagtial Mandal & District under General Loan Scheme. The loan is secured by following collateral security property.

COLLATERAL SECURITY:

Sri Vanarasi Thirumalaiah, S/o. Vanarasi Mallaiah is offering Freehold interest in Open land admeasuring 827.07sq.yds covered by Sy. Nos, 76,77 and 78 situated at Dharoor Village, Revenue Mandal Jagtial, Jagtial Municipality and Jagtial District as collateral security. The Surety is claiming title to the above property by virtue of Regd Sale Deed Doc. No.389/2015, dated:30.01.2015 (Jt.SRO-Mallial), Regd. Deed of Release Doc. No. 6575/2016, dated: 21.12.2016 (SRO-Jagtial) and Regd. Sale Deed Doc. No.259/2021, dated: 12.01.2021(SRO-Jagtial), The property is bounded by Presently **North:** 30' wide Road, **South:** Plots of Nune Kavitha, Nune Ramesh and Sirigiri Sandya, **East:** Plot of Chintal Venkatesham, **West:** Plot of Kotagiri Ravinder

Hence, any person/institution, banks, having any claim/right/interest or any objections for mortgage of the above property in favour of our corporation shall inform to the undersigned in writing with the documentary proof/evidence within 7 days of this notice, otherwise it shall be deemed that the above properties are free from encumbrance, charges, adverse claims and the Corporation will proceed further with the equitable mortgage transaction. Please note that objections received after the said notice period are not at all binding on the Corporation.

Date: 05.02.2024
Place: Karimnagar.

Sd/- ASSISTANT GENERAL MANAGER
A.P. STATE FINANCIAL CORPORATION
Opp: Dist. Collectorate Complex KARIMNAGAR,
(0878) 2243662.Mobile: 8897255433

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ORAGALA MALLESH S/O. ORAGALA KANKAIAH R/O.H.NO. 3-42, MANGALAPALLY, CHOPPADANDI, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " ORIGELA MALLESHAM " S/O.ORIGELA KANKAIAH.
AJK-14904

CHANGE OF NAME

★ I, PONNAMANENI HANMANTH RAO S/O. PONNAMANENI GOVINDA RAO R/O.H.NO. 4-70/4/21, SARASWATHI NAGAR, THEEGALAGUTTAPALLY, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " PONNAMANENI HANUMANTHA RAO " S/O. PONNAMANENI GOVINDA RAO..
AJK-154905

BUSINESS OFFER

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph:9493786468 / 6301041696.
AJH-13362

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు/సంవత్సర చందాదారులు**గా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

జగిత్యాల : 90001 95562 (JGL)
96034 91841 (MTPL)
ACM : 99854 11274

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

ఎలుగుబంటి దాడి ఘటనపై అధికారుల ఆరా

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5: ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండాలో ఈ నెల 4న ఎలుగుబంటి దాడి చేసిన సంఘటనలో అదే తండాకు చెందిన రైతు గుగులోతు హరిలాల్ తీవ్రగాయాల పాలైన విషయం విధితమే. సోమవారం రాజన్నసిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల అటవీ శాఖ అధికారులు ఘటనపై ఆరా తీశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలోని అటవీ శాఖ అధికారులు దేవునిగుట్టతండా శివారు అటవీ ప్రాంతంలో పరిశీలించారు. ఎలుగుబంటి దాడి చేసినట్లు ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో పక్కనే ఉన్న కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారులకు ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు సమాచారం అందించారు. దాంతో ఆ జిల్లాకు సంబంధించిన అధికారులు చేరుకోవడంతో వారితో కలిసి మాచారెడ్డి మండలం సోమారిపేట, బంజేపల్లి తదితర అటవీ గ్రామాల్లో ఆరా తీశారు. పూర్తి స్థాయిలో విచారించగా దాడికి గురైన హరిలాల్‌ను మాచారెడ్డి మండలానికి చెందిన 108 వాహనంలో రెండు జిల్లాల సరిహద్దు నుంచి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని వాహన సిబ్బంది పేర్కొన్నారని ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు వివరించారు. గొల్లపల్లి, వీర్నపల్లి ఎఫ్ఎస్‌వోలు సాకారం, రంజిత్‌కుమార్, ఎఫ్‌బీవోలు, మాచారెడ్డి మండల అటవీ శాఖ అధికారులు ఉన్నారు.

నాటు బాంబులు పేలడమే కారణమా?

దేవునిగుట్టతండాలో రైతు గుగులోతు హరిలాల్‌పై ఎలుగుబంటి దాడిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హరిలాల్‌తో పాటు మరో ఇద్దరు కలిసి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం బంజేపల్లి అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లి నాటు బాంబులను అమర్చుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పేలడంతో ఘటన చోటు చేసుకుందని వినవస్తున్నాయి. హరిలాల్‌తో పాటు మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా మాచారెడ్డి మండలానికి చెందిన 108 వాహనంలో ఎలుగుబంటి దాడి చేసిందని పేర్కొంటూ హరిలాల్‌ను ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిసింది. మరో ఇద్దరిని కామారెడ్డికి తీసుకెళ్లినట్లు సమాచారం. హరిలాల్ పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది. దీనిపై సిరిసిల్ల ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌రావు వివరణ కోరగా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5: రాజస్థాన్‌లో ఈ నెల 7 నుంచి 11 వరకు జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో గత నెల 28న జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు జైనపురం త్రిష, జక్కుల తేజస్విని, గుంతకాల యశ్వంత్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెడ్డవేని మధు, జిట్టబోయిన శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహి పాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి పెటాటీఎస్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ శ్రీనివాస్, ఎండి యూనుస్ పాష, డీవైఎస్‌ఓ కీర్తి రాజవీరు, హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి కలిగేటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జెట్టిపల్లి అశోక్, బాధ్యులు వి రాజేందర్, ఐ శ్రీనివాస్, వి రాజ్‌కుమార్, భాస్కర్, అనూప్‌రెడ్డి, వీర్ పాల్ తదితరులు అభినందించారు.

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ మృతి

● కట్నం వేధింపులని తల్లిదండ్రుల ఫిర్యాదు

గంగాధర, ఫిబ్రవరి 5: గంగాధర మండలం హిమ్మత్‌నగర్‌కు చెందిన ఏగుర్ల స్వప్న(27) గత నెల 29న ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ అభిలాష్ తెలిపారు. రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లికి చెందిన స్వప్నను గంగాధర మండలం హిమ్మత్‌నగర్‌కు చెందిన ఏగుర్ల కుమార్‌తో 2018లో వివాహం జరిపించారు. స్వప్నకు కుమారుడు, కుతురు జన్మించిన తరువాత సంవత్సరం నుంచి అదనపు కట్నంతో పాటు ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేయాలంటూ కుమార్ వేధిస్తుండేవాడు. దీనిపై స్వప్న తల్లిదండ్రులు హిమ్మత్‌నగర్‌లో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి కుమార్‌కు 2.30లక్షలు ఇచ్చారు. కొన్ని రోజుల కాపురం సజావుగా సాగినా మళ్లీ ఎకరం భూమి కావాలంటూ భర్త కుమార్‌తో పాటు అతని తల్లిదండ్రులు వేధింపులకు గురిచేయగా మనస్థాపంతో జనవరి 29న ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించి స్వప్న తల్లిదండ్రులకు సమాచారం అందించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమ వారం మృతి చెందింది. స్వప్న తల్లి సత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటేదాన్ 11.15am

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 7.45,9.00

NATTIS ENTERTAINMENTS RELEASE


ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి



ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల
సూపర్ స్టార్ రజనీకాంత్ గారు నటించిన



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్ | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్



SUPER HIT నేడే చూడండి




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

బిట్‌కాయిన్ పేరుతో మోసం

వీణవంక ఫిబ్రవరి5: మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన వడ్లూరి రాజు బిట్ కాయిన్‌లో పెట్టుబడి పెడితే అధిక డబ్బులు వస్తాయని ఆశపడి దాదాపు లక్ష ఏడు వేల రూపాయలు మోసపోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. జనవరి 6వ తేదీన అమిటల్ మార్కెటింగ్ కంపెనీలో జాబ్ ఉన్నదని మొదట కొంత డబ్బులు పెట్టుబడిగా పెట్టాలని అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ మెసెజ్ వచ్చింది. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని తప్పుడు సంకేతాలు ఇచ్చి 1,07,000 రూపాయలు కాజేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రాజు పేర్కొన్నాడు.









ఎట్లుండె నా పల్లె..

అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో తేలిన అనంతగిరి

'ప్రాజెక్టుల నీళ్లు తగ్గినయి.. మన ఊరు తేలిందంటే ఇట్ల వచ్చినం.. అగో చూడు.. మన పంచాయతీ ఆఫీసు.. అట్లనే ఉంది.. పొట్లోళ్ల చింత చూడు.. నీళ్లలో ఉన్నా.. ఎండినా.. అప్పటి తీరుగనే నిలబడి ఉంది.. హనుమండ్ల గుడి చూడు.. దేవుడు లేకపోయినా ఇంకా మంచిగనే ఉంది.. మన ఇండ్లన్నీ ఏమైపాయె.. ఎవళ కోసమో మనం పుట్టి పెరిగిన ఊరు ఇడిసి పోతిమి.. ప్రాజెక్టుకు మన ఊరిపేరన్నా పెట్టకపోయిరి.. మనది కాని కాడికి పోయి తిప్పలు పడవడితిమి.. ఏం చేద్దాం.. మన రాతే ఇంత ఉంది'.. ఇదీ అనంతగిరి నిర్వాసితుల ఆవేదన. అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో నాలుగేళ్లుగా నీట మునిగిన అనంతగిరి గ్రామం కనిపిస్తోంది. గ్రామంలోని శిథిలాలను ఈ ఊరి నిర్వాసితులు వచ్చి చూసి ఆ ప్రాంతంతో అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు..

- కూలిన ఇళ్లను చూసి తమ అనుబంధాలు గుర్తు చేసుకుంటున్న నిర్వాసితులు
- అన్నంపెట్టిన ఊరును విడిచి అష్టకష్టాలు పడుతున్నామంటూ ఆవేదన

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5: అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీరు తగ్గడంతో మునిగిన అనంతగిరి గ్రామంలోని శిథిలమైన ఇళ్లు కనిపిస్తున్నాయి. ఊరితో తమకున్న అనుబంధాన్ని గుర్తు తెచ్చుకొని గ్రామస్థులు శిథిలమైన తమ ఇళ్లను చూస్తూ తమ బాధను దిగమింగుకుటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 10వ ప్యాకేజీలో భాగంగా అనంతగిరి గ్రామసమీపంలో 3.5 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మించారు. తాము గ్రామాన్ని విడిచిపెట్టలేమని, ప్రాజెక్టు డిజైన్ మార్చాలని గ్రామస్తులు చేసిన పోరాటాలు పనిచేయలేదు. అనంతగిరి గ్రామానికి చెందిన 2,500 ఎకరాల భూమిని సేకరించారు. ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యేనాటికి ఉన్న 837 ఇళ్లు, 1,135 కుటుంబాలకు పరిహారం ఇచ్చి గ్రామాన్ని ఖాళీ చేయించారు. 2020లో ప్రాజెక్టును ప్రారంభించి దానికి అన్నపూర్ణ రిజర్వాయర్‌గా నామకరణం చేశారు. తాము సర్వస్వాన్ని కోల్పోయినందున కనీసం తమ గ్రామం పేరు అయినా అనంతగిరి ప్రాజెక్టుకు పెట్టాలని గ్రామస్థులు కోరారు. లేకపోతే తమ గ్రామంలోని ముత్యాల పోచమ్మ పేరు పెట్టాలని వేడుకున్నారు. ప్రభుత్వం వారి వినతులను పట్టించుకోలేదు.



నీరు తగ్గడంతో తేలిన ఇళ్ల శిథిలాలు

● నాలుగు సంవత్సరాలకు తేలిన గ్రామం

అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించిన నాలుగు సంవత్సరాలు నిండుకుండలా ఉండేది. ప్రస్తుతం ఒక టీఎంసీ నీరు మాత్రమే ఉండటంతో శిథిలమైన ఇళ్ళు కనిపిస్తున్నాయి. తమ ఇల్లు ఎక్కడ ఉందో గుర్తించి గ్రామస్తులు కుటీంబీకులతో కలిసి చూసి వస్తున్నారు. శిథిలమైన ఇంటి భవనాల నుంచి కొంతమంది స్టీల్‌ను తీసుకెళుతున్నారు. గతంలో గ్రామానికంతటికి ఆలంబనగా నిలిచిన కుమ్మరికుంట, కొత్తచెరువులు బోసిబోయి కనిపిస్తున్నాయి. గ్రామస్తులంతా ప్రతి రోజు మంచి చెడులు మాట్లాడుకునే పొట్లోళ్ల చింత ఇప్పటికీ నిలబడే ఉంది. గ్రామపంచాయితీ కార్యాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాల భవనాలు చెక్కు చెదరకుండా ఉన్నాయి.



ప్రాజెక్టు నిర్మాణానికి ముందు అనంతగిరి గ్రామం (ఫైల్)

● సమస్యలు తీరలేదు

తమ పుట్టిన ఊరును విడిచిపెట్టినా తమ సమస్యలు మాత్రం తీరలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కొంత మందికి పూర్తిస్థాయిలో పరిహారం అందలేదు. మరికొంత మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు.



పాఠశాల భవనాలు

పుట్టిపెరిగిన ఊరును చూసి బాధను దిగమింగుకుంటున్నాం..



- కూనబోయిన శంబయ్య, అనంతగిరి

పుట్టిపెరిగిన ఊరి ప్రస్తుత పరిస్థితిని చూసి బాధను దిగమింగుకుంటన్నాం. గ్రామంలో అన్నిరకాల పనులు చేసుకునేవాళ్లం. అందరం పొట్లోల్ల చింత దగ్గర కలిసి మంచీ, చెడు మాట్లాడుకునేవాళ్లం. ఇప్పడు కాలనీలో అలాంటి పరిస్థితి లేదు. ఊరుతేలిందని పిల్లలు తీసుకువస్తే వచ్చిన. కూలిన ఇంటిని చూస్తే ఎంతో బాధ అనిపిస్తోంది. 80 సంవత్సరాలు అనంతగిరి గ్రామంలోనే ఉన్నా. ముసలితనంలో ఊరికి దూరమైన.

ఊరు విడిచి ఎటుగాని వాళ్లం అయ్యాం



- వల్లంపట్ల రాజవ్వ, అనంతగిరి

ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడంతో ఊరు విడిచి కాలనీకి పొయ్యి ఎటుగాని వాళ్లమయ్యాం. ఇన్నిరోజులు నీరు ఉండటంతో ఏమీ అనిపించలేదు. ఇండ్లు తేలిన తర్వాత వచ్చి చూస్తే ఎంతో బాధనిపిస్తోంది. పరులకు కూడా ఇటువంటి కష్టాలు రావద్దు.

ఎస్సీ వర్గీకరణపై సుంప్రీకోర్టులో నేడు విచారణ

● ఢిల్లీకి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 5: సుప్రీంకోర్టులో మంగళవారం ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు జడ్జీల బెంచ్ ముందు వాదనలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మానకొండూర్, జుక్కల్ ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, తోట లక్ష్మీకాంతరావు ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ నలుగురు వాదనలు వినిపించేందుకు అవసరమైన సమాచారంతో అడ్వకేట్లతో సహా ఢిల్లీకి వెళ్లారు. జనాభా దామాషా పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ జరుగాలనే అంశంపై చర్చిస్తారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

చోరీ కేసులో మూడేళ్ల జైలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 5: చోరీ కేసులో నిందితురాలికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ ప్రవీణ్ సోమవారం తీర్పు ఇచ్చారు. ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ముస్తాబాద్ మండలంలోని నామాపూర్‌కి చెందిన జంగిటి లక్ష్మి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గంభీరావుపేటకు చెందిన పాటి సునీత మాయమాటలు చెప్పి బంగారు అభరణాలు దోచుకొని పరారైంది. ఈ ఘటనపై బాధితురాలు లక్ష్మి ఫిర్యాదు మేరకు పాటి సునీతను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందతురాలిపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు, రూ.2వేల జరిమానా విధించారు.

హుజూరాబాద్‌లో కోతుల బెడద

● ఇద్దరికి గాయాలు

హుజూరాబాద్, ఫిబ్రవరి 5: హుజూరాబాద్ పట్టణంలో రోజు రోజుకు కోతుల బెడద ఎక్కువైంది. పది రోజుల క్రితం విద్యానగర్‌లో కోతులు ఒకరిని గాయపరచగా తాజాగా సోమవారం పట్టణంలోని తునికి సమ్మయ్య, ఆర్ లచ్చమ్మలను ఇంటి ముందు కోతులు దాడి చేశాయి. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. హుజూరాబాద్‌లో వేలాది కోతులు రోడ్డు వెంట తిరుగుతున్నాయి. వీటిని పట్టించుకోవాల్సిన మున్సిపల్ పాలకవర్గం అటూ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా ప్రజలు కోతుల బెడదతో భయపడుతున్నారు. తలుపు తీసి ఉంటే ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందర వందర చేయడంతో పాటు దాడులు చేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. రోడ్డుపైకి వెళ్లాలంటేనే జనం భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కోతుల బెడద లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

భక్త జనసంద్రంగా రాజన్న క్షేత్రం



భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయ పరిసరాలు



ఆలయ పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన భక్తుల వాహనాలు

వేములవాడ, ఫిబ్రవరి 5: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం సోమవారం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనంతో జాతరను తలపించింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీ ప్రకారం ప్రతినిత్యం వేలాది మంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు సుమారు 80 వేలకు పైగా భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించినట్లు అంచనా. ఆదివారం తెల్లవారుజాము నుండి ప్రారంభమైన శ్రీ స్వామివారి దర్శనం రాత్రంతా కొనసాగగా సోమవారం రాత్రి వరకు భక్తులు నిరంతరాయంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. సుమారు నాలుగు నుండి ఐదు గంటల పైగా సమయం అవసరమైంది. ఆదివారం ఉదయం నుండి ప్రారంభమైన కోడె మొక్కు చెల్లింపు సోమవారం రాత్రి వరకు నిరంతరాయంగా సాగింది. భక్తుల వాహనాలతో గుడి చెరువు పార్కింగ్ ప్రదేశం పూర్తిగా నిండిపోయింది. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. వేలాది మంది భక్తులు తలపై బోనం పెట్టుకొని క్యూ లైన్లలో గంటలకు పైగా నిరీక్షించి ఆలయంలో చేరుకుని బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

రుద్రంగి ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన సుద్దాల భూమయ్య కొద్ది రోజులుగా కొండగట్టులో ఉంటున్నాడు. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో చుట్టుపక్కల వారు భూమయ్య కూతురుకు సమాచారం అందించారు. దీంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై అశోక్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో చోరీ సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై అశోక్ తెలిపారు.

తాళాలు పగులగొట్టి

'డబుల్' ఇళ్లలోకి ప్రవేశం



డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద లబ్ధిదారులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5: డబుల్‌బెడ్‌రూంల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా జరిగినా అప్పగించక పోవడంతో పెద్దలింగాపూర్ గ్రామంలో లబ్ధిదారులు తాళాలు పగలగొట్టి గృహప్రవేశం చేశారు. ప్రభుత్వం డబుల్‌బెడ్ రూంల నిర్మాణంలో భాగంగా పెద్దలింగాపూర్ గ్రామంలో 40 డబుల్‌బెడ్‌రూంల ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. గ్రామ సభ ద్వారా 16 నెలల క్రితం లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రభుత్వం మారడం గ్రామంలో మరోసారి గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందనే వదంతులు వ్యాపించడంతో లబ్ధిదారులు సోమవారం ఉదయం తాళాలు పగటగొట్టి గృహప్రవేశాలు చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జావెద్‌అహమ్మద్, ఎస్సై సుధాకర్, ఆర్ఐ షఫీలు డబుల్‌బెడ్‌రూం వద్దకు చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. త్వరలోనే ప్రొసీడింగ్‌లు అందిస్తామని, అప్పటి వరకు డబుల్‌బెడ్‌రూంల నుంచి వెళ్లిపోవాలని లబ్ధిదారులకు అధికారులు సూచించారు.

మెడపై కత్తి పెట్టి బంగారు ఆభరణాలు అపహరణ



వివరాలు సేకరిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

కోనరావుపేట, జనవరి 5 : ఓ మహిళ మెడపై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తి పెట్టి మూడు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. దొంగల కోసం డాగ్ స్క్వాడ్‌తో గాలింపు చేపట్టారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన నంది సిద్ధవ్వ సోమవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో బాత్రూం కోసం బయటకు వచ్చింది. అక్కడే ఉన్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అకస్మాత్తుగా ఆమె మీద పడి ఒకరు గొంతుపై కత్తి పెట్టి నోరు మూసి మెడలో ఉన్న పుస్తెలతాడు, చెవులకున్న కమ్మలు అపహరించారు. అరుస్తే చంపేస్తామని బెదిరించారు. సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు రెండు లక్షల విలువ గలవి దొంగిలించి పరారయ్యారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, వేములవాడ డిఎస్‌పి నాగేంద్రచారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించి డాగ్ స్కాడ్‌తో గాలింపు చేపట్టారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కొంతమంది యువకులు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని మంగళపల్లిలో జరిగిన చోరీని త్వరలోనే చేధిస్తామని గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో దొంగతనం జరిగిన తీరును పరిశీలించి మాటాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేసవిలో దొంగతనం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉంది

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 5: ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ వారి 9వ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా అవసరాలు తీరిస్తే వారు గుండెల్లో పెట్టుకుంటారు, అలాంటి ప్రజలకు సేవ చేయడం చాల సంతోషంగా ఉంటుందన్నారు. ప్రజలు వైద్య కోసం వచ్చినప్పుడు వ్యాపార దృక్పథంతో కాకుండా మంచి సేవలు అందిస్తే జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌ను అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు.

విండో చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం...

నేడు చైర్మన్ ఎన్నిక

కథలాపూర్, ఫిబ్రవరి 5: మండలంలోని సిరికొండ సింగిల్ విండో చైర్మెన్ చుక్క దేవరాజం పై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. సోమవారం జిల్లా సహకార సంఘ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మొదట డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించారు. గోదాం నిర్మాణం, ఎరువుల పంపిణీ, పెట్రోల్ పంపు ఏర్పాటు వంటి అంశాలపై డైరెక్టర్లతో చర్చించిన అనంతరం ఓటింగ్ నిర్వహించారు. 9 మంది డైరెక్టర్లు చెర్మన్‌కు వ్యతిరేకంగా చేతులు ఎత్తారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుత చైర్మెన్ బత్తుల నరేష్‌కు తాత్కాలిక చైర్మెన్‌గా బాధ్యతలను అధికారులు అప్పగించారు. కాగా ఈ నెల 6న 9 గంటలకు చైర్మెన్ ఎన్నిక ఉంటుందని అధికారులు ప్రకటించారు. పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శివ నాగేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సీఈఓ రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

ధర్మపురి, ఫిబ్రవరి 5: పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించాలని కోరుతూ ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సోమవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆర్పీలు వినతి పత్రాన్ని సమర్పించారు. గత 2023 జూన్ నుంచి డిసెంబరు వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇప్పించాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018లో ప్రభుత్వం తమకు రూ.4000 చొప్పున గౌరవ వేతనం అమలు చేసిందని ఆ తరువాత మరో రూ.2000 పెంచిందన్నారు. తమకు ఇచ్చే గౌరవ వేతనం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ కోసం నెలకు రూ 20,000 అమలు చేయాలని, ప్రభుత్వ బడ్జెట్ కేటాయించి, ప్రతి నెల గౌరవ వేతనం ఇప్పించాలని కోరారు. డ్రెస్ కోడ్ అమలు చేసి రూ.10 లక్షలు ఆరోగ్య బీమా, రూ 10 లక్షలు ప్రమాద బీమా, జాబ్ చార్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్పీలు సంగి పద్మ, ధర్మ, స్వేచ్ఛ, లక్ష్మి, భవాని, మంగ, లక్ష్మి ఉన్నారు.

మసీదుల ఆవరణలను శుభ్రం చేయించాలి

మున్సిపల్ కమిషనర్‌కు మైనార్టీ నాయకుల వినతి

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 5: మెట్‌పల్లి పట్టణంలోని షబ్బే మెహరాజ్ ఖబ్రస్థాన్, మసీదుల పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేయించాలని మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ అధికారులను కోరారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు మైనార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని ఖబ్రస్థాన్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి లైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. స్పందించిన కమిషనర్ త్వరలోనే పారిశుధ్య పనులను చేపడుతామన్నారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ఫారూఖ్ అలీ, మీర్జాబేగ్ షేక్, సాదక్ హుస్సేన్, మహమ్మద్ సమియొద్దీన్, అబ్దుల్ నయీమ్ ఉన్నారు.

జాబ్ మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 5: జాబ్ మేళాలతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బెజ్జారపు వేణుగోపాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో టైమ్స్ ప్రో వారు జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మేళాలలో 200 మంది డిగ్రీ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు హాజరు కాగా వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా జాబ్ మేళాలను నిర్వహించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినయ్ కుమా ర్, ప్రిన్సిపాల్ కోలు రవి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెగడపల్లి రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

పెగడపల్లి, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆలయ హుండీని సోమవారం భక్తులు, శివదీక్షాపరులు లెక్కించగా రూ. 1,15,585 ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గంగారెడ్డి, కార్యదర్శి పోచమల్లు, పార్థసారథి, నర్సింహారెడ్డి, రమేష్, మహేష్ వెంకట్‌రెడ్డి, తిరుపతి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో విక్రయాలకు టెండర్లు వాయిదా

బీర్‌పూర్, ఫిబ్రవరి 5: జగిత్యాల జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి మార్చి 2వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ఆయా వ్యాపారులు సామగ్రి విక్రయాల కోసం సోమవారం మధ్యాహ్నం టెండర్లు నిర్వహించగా వేలం పాటకు డిపాజిటర్లు ముందుకు రాకపోవడంతో టెండర్లు వాయిదా వేస్తున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, జడ్పీటీసీ పాత పద్మ రమేష్, కొల్వాయి సింగిలివిండో చైర్మన్ నవీన్‌రావ్, ఎంపీటీసీలు రంగు లక్ష్మన్, నారపాక రమ రమేష్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ఫిబ్రవరి 5: కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఇండో-నేపాల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల ఓకినోవా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు కప్పుతో పాటు 13 పతకాలు సాధించినట్లు స్కూల్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ అల్లె రమేష్ సోమవారం తెలిపారు. సీనియర్ జూనియర్ కటా, కుమ్మితే విభాగంలో నేపాల్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, మహా రాష్ట్ర, త్రిపుర రాష్ట్రాల కరాటే విద్యార్థులతో పోటీ పడి 2 బంగారు, 5 వెండి, 6 కాంస్య పతకాలను సాధించినట్లు కోచ్ అల్లె రమేష్ తెలిపారు. విద్యార్థులను తెలంగాణ చీఫ్ వసంత్ కుమార్, నేపాల్ కరాటే డో అసోసియేషన్ ప్రెసిడెంట్ సెన్సయి బీఆర్ మిత్రా, టోర్నమెంట్ చీఫ్ డైరెక్టర్ సెన్సయి ఎల్ నాగేశ్వర్‌రావు, తెలంగాణ ప్రెసిడెంట్ ఇప్ప శ్రీనివాస్ ఇన్‌స్ట్రక్టర్ రమేష్ విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య

జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ

కోరుట్ల, ఫిబ్రవరి 5 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి. నారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యా బోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి నారాయణ మాట్లాడారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉపకార వేతనాలు అందిస్తూ రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు పొందడానికి ప్రభుత్వ కళాశాలలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిందం రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



వెన్నుమట్ల ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తున్న లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ఫిబ్రవరి 5: అభిమానంతో తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సోమవారం గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్, గొల్లపల్లి, శ్రీరాములపల్లె గ్రామాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పర్యటించి ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం వెన్నుమట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పలు సమస్యలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలు చేసిందని, మరో రెండు గ్యారెంటీలైన రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, వాటిని త్వరలోనే అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంత ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, మేడారం రిజర్వార్, కాళేశ్వరం లింక్-2 ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఆలోచన కూడా గత ప్రభుత్వ నాయకులకు లేదని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ నుంచి, మేడారం రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం లింక్ టు ప్రాజెక్ట్ నుంచి అప్పటి మంత్రి హరీష్ రావు సిద్ధిపేటకు తరలించిన అప్పటి మంత్రి కొప్పుల పట్టించుకోకుండా ఉండటం వల్లే ఇక్కడ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీటి సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. తలాపునే గోదావరి ఉన్న ఈ ప్రాంత ప్రజలు తాగు, సాగునీటికి అరిగోస పడటానికి కారణం కొప్పుల ఈశ్వర్ అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, తాజా మాజీ ప్రతినిధులు గంగాధర్, సత్యనారాయణ గౌడ్, పద్మ వెంకటేశం, రాజ్యలక్ష్మి, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, ఫిబ్రవరి 5 : దేవాలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మహాదేవ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో మాట్లాడారు. భగవంతుడికి సేవ చేయ్యడం అదృష్టమని అన్నారు. ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఎమ్మెల్యేను నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు సన్మానించారు. మొదట వేదపండితులు పాలపు భరద్వాజ్ శర్మ దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి నూతన కార్యవర్గంచే సన్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ కుమార్, వైద్యుడు ప్రభాకర్, సింగిల్ విండో చైర్మెన్ భూంరెడ్డి నాయకులు గడ్డం మధు, గుడ్ల మనోహర్, పుప్పాల ప్రభాకర్, ప్రభులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: విద్యార్థులకు విద్యాసామగ్రితో పాటు డిక్షనరీలను అందిచండం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఎఖీన్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మార్గం దిలీప్ కుమార్ 110 మందికి విద్యా సామగ్రి, డిక్షనరీలను అందించగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు విద్యలో రాణించి తల్లి దండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, న్యాయవాది బద్ది మురళి, ప్రదానోపాధ్యాయులు మార్గం రాజేంధర్ ప్రసాద్, ఉపాధ్యాయులు శంకరయ్య, ప్రణయ్‌లతో పాలు పలువురు పాల్గొన్నారు.

వాడకట్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 5 : పట్టణంలోని సాయి వాసవి వాడకట్టు సమస్యలను నాయకులు, సభ్యుల సహకారంతో కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు కోట కిరణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో నిర్వహించిన ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడుగా కోట కిరణ్‌కుమార్ ఎన్నికైనట్లు సభ్యులు తెలిపారు. నూతనంగా ఎన్నికైనా కోట కిరణ్ కుమార్‌ను నాయకులు, సభ్యులు శాలువలతో సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అందరి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తాన్నారు. చదువు కోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారు సంప్రదిస్తే తన వంతు సహకారం ఉంటుందన్నారు. సంఘం కార్యదర్శి ర్యాగేళ్ల సోమేశ్, ఎలగందుల చొక్కయ్య, పోతునూరు శంకర్, గాద రమేష్, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ఆటా-పాట



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

కోరుట్ల, ఫిబ్రవరి 5 : పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల రజితోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం విద్యార్థులు నిర్వహించిన ఆటపాట అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, నాటికలు ఆహ్వానితులను అలరింపజేసింది. ఈ సందర్భంగా విద్యా సంస్థ వ్యవస్థాపకుడు ఎంఏ గఫార్ మాట్లాడారు. పాఠశాల ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ కిజర్‌లతో పాటు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌పై దాడి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 5 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై దాడి చేసిన కేసులో ఇద్దరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అశోక్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే కళాశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మికి సంబంధించిన వేతనం విషయంలో లక్ష్మి కుమారుడు సంతోష్ ప్రిన్సిపాల్‌తో గొడవకు దిగాడు. విధులకు ఆటంకం కలిగించడంతో పాటు బూతులు తిడుతూ చంపుతానని బెదిరించడంతో పాటు దాడికి పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తల్లి, కుమారుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నటేష్ పేర్కొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టిసారించాలి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 5: రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టిసారించాలని ఏఈవో సంధ్య రైతులకు సూచించారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని సోమన్‌పల్లి గ్రామంలో గొంటి మొగిలికి చెందిన ఆయిల్ పామ్ తోటను ఏఈవో సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటలను సాగుచేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతులు కోస్నా జగ్గారెడ్డి, నీలం గంగయ్య, మామిడిపల్లిలింగయ్య పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 5 : పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలోని జాతీయ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించిన ఉద్య మకారుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడాన్ని ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించకుండా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధు లపై విమర్శలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేర వేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజ లకు అందజేయాలన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, నాయకులు శ్రీనివాస్, ఎనుగందుల శ్రీనివాస్, సంజీవ్, రాజన్న, అర్జున్, నల్ల మహేష్, మునాఫ్, నరేందర్, శివ పాల్గొన్నారు.

గ్రామంలో క్షుద్ర పూజలు : ఆందోళనలో ప్రజలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 5 : మండలంలోని అప్పారావుపేట గ్రామంలో ఇటీవల క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్లు బయట పడటంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సంద్రల్లపల్లి మూల మలుపు నుంచి దమ్మయ్యపేట, కోనాపూర్, సూరంపేట గ్రామాలతో పాటుగా ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. రామకిష్టాపూర్, చెప్యాల క్రాస్ రోడ్డు, జేఎన్‌టీయుకు వెల్లు దారిలో, కొడిమ్యాల-చింతల్లపల్లి గ్రామ దారిలో గతంలో పలు మార్లు క్షుద్ర పూజలు చేసినట్లుగా పలువురు తెలిపారు. మూడనమ్మకాలను పట్టించుకో వద్దని ప్రజలను అధికారులు చైతన్యవంతులను చేయాలి. అధికారులు గ్రామాలలో ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తే ప్రజలు మూడనమ్మకాలకు దూరంగా ఉంటారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జాతీయ పురస్కారానికి ఎంపిక

రాయికల్, ఫిబ్రవరి 5: రాయికల్ మండలం మైతాపూర్‌కు చెందిన గంగుల శ్రీనివాస్ సోమవారం జాతీయ పురస్కారం అందుకున్నాడు. సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు. ఆయన చేసిన సేవలను పురస్కరించుకుని యువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ జాతీయ నాయకులు వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని జాతీయ పురస్కారాలు అందజేస్తుంటారు. వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో గంగుల శ్రీనివాస్ జాతీయ పురస్కారం అందుకున్నాడు. శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

పెగడపల్లి, ఫిబ్రవరి 5 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పెగడపల్లి ఎస్ఐ సీహెచ్.సతీష్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు సోమవారం పెగడపల్లి ఎస్.ఐ సతీష్ ఆధ్వర్యంలో భారీ వాహనాలు, పాఠశాల వ్యాన్లు, ట్రాక్టర్లకు తదితర వాహనాలకు వెనకాల రేడియం స్టిక్కర్లు అంటించ డంతో పాటు వాహన డ్రైవర్లకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఏఎస్ఐ సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సిబ్బంది ఉదయ్ ఉన్నారు.

సామాజిక బహిష్కరణ చేసిన వారిపై ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 5 : మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను సామాజిక బహిష్కరణ చేసిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులపై సోమవారం గీత కార్మికులు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన 22 ఎకరాల భూమిని 2004లో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొన్నామన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం ఆ భూమిలోని కొంత భాగం సంఘ సభ్యుడికి విక్రయించామన్నారు. దీంతో ఆత్మకూర్ వీడీసీ సభ్యులు గ్రామానికి చెందిన భూమిని ఎలా అమ్ముతారని ప్రశ్నిస్తూ భూమిని విక్రయించినందున వారితో గ్రామంలో ఎవరూ మాట్లాడొద్దని, వారి వద్ద ఎవరు కల్లు తాగొద్దని, కిరాణం వస్తువులు ఇవ్వొద్దని పలు ఆంక్షలు విధించారు. ఉల్లంఘించిన వారికి రూ. 50 వేలు, తెలిపిన వారికి రూ. 25వేలు జరిమా నాలు విధిస్తామని హుకుం జారీ చేశారన్నారు. మూడు రోజుల నుంచి గ్రామంలో ఎవరు మాట్లాడక పోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారిలో గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు మల్లేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, మల్లయ్య, సత్యనారాయణ, పరుశురాం, శ్రీనివాస్, రాజలింగింగం, మహేష్ గౌడ్, విజయ్, ధశరథం, మనోజ్, నర్సయ్య, రాజేందర్, సభ్యులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయ ముట్టడి విజయవంతం

కమిషనర్‌కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, ఫిబ్రవరి 5 : మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇంట్లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే రద్దు చేసి మున్సిపల్‌కు అటాచ్ చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ముట్టడి విజయవంతం అయింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆందోళనను నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తన స్వంత అవసరాలకు మున్సిపల్ సిబ్బందిని పదేళ్లుగా వినియోగించుకోని మున్సిపల్ ఖజానా నుంచి రూ. 8 కోట్ల దుర్వినియోగం చేసాడని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే వద్ద కార్మికులకు సంబంధించిన డబ్బులను రికవరీ చేసి కార్మికలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కమిషనర్ రాజేశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరీ నాగభూషణం, మున్సిపల్ మాజీ చైర్మెన్ శీలం వేణుగోపాల్ నాయకులు అడెపు మధు, నర్సయ్య, లింగం, రియాజ్, స్యోగబీ, మచ్చ కవిత, వెంకటస్వామి, సత్యనారాయణ, ప్రతాప్, పేట భాస్కర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: ఎమ్మెల్యే ఇంట్లో పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులను రికవరింగ్ చేసి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమ వారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించి నిరసన తెలిపి, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో ఎంత మంది కార్మికులు పని చేసారో వారి వివరాలను కలెక్టర్‌కు తెలియజేయాలన్నారు. మున్సిపల్ కార్మికులను విధుల్లోకి తీసుకొని జీతభత్యాలను రికవరి చేయాలని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చే స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు యామ రాజయ్య, మర్రి సహదేవ్, నాయకులు రాజేష్, రాజేశ్వర్‌గౌడ్, షాకీర్, అంజిరెడ్డి, లక్ష్మణ్, మారుతి, రైస్, ప్రేమ్, రమేష్, తిరుపతిరెడ్డి, ముఖీం, సరేష్, మొహమ్మద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొడిమ్యాల: మండల కేంద్రంలో నిర్మించిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మం డల కేంద్రానికి చెందిన వేవచెన్న నర్సయ్యజమున దంపతులు సోమవారం 25 వేల రూపాయలను ఆలయ పూజారి నాగరాజు రమేష్‌కు అందించారు. దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండ శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పట్టెనామాలు, కోర మీసాలు అమ్ముకొను హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొను టకు హక్కు పొందుటకు ఈ నెల 6న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సత్యనారాయణరావు, ఈవో వి. అనూష తెలిపారు. ఫిబ్రవరి 19, 2024 నుంచి ఫిబ్రవరి 25 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు పట్టె నామాలు, కోర మీసాలు అమ్ముకొనుటకు హక్కు పొందుటకు గాను 2 లక్షల రూపాయల డిపాజిట్, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొను హక్కు పొందుటకు 40 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

రాయికల్: మండలంలోని ఆల్యనాయక్ తండా గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సోమవారం కలెక్టర్ యాస్మిన్ బాషాకు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి 2019-2023లో రూ.30 లక్షల నిధులు వచ్చాయని, ఈ విషయంపై గ్రామ సభలో లెక్కలు చూపాలని అడిగితే పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు బెదిరిస్తున్నారన్నారు. విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరారు. ఫిర్యాదు అందజేసిన వారిలో గ్రామస్థులు గంగాధర్, సురేష్, వినోద్, వసంత్, తిరుమల్, రాజు, వెంకటేష్, రాజేష్ ఉన్నారు.

ధర్మపురి: మండలంలోని కమలాపూర్‌లో మాజీ ఉప సర్పంచ్ ఒడ్డేటి నరేష్ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సుమన్ ప్రారంభించారు. ప్రతిమ ఫౌండేషన్ వైద్యులు, సిబ్బంది అఖిల్, వరుణ్, అశోక్, మాధవీ, రవీన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కమలాపూర్ మాజీ సర్పంచ్ కొండపెల్లి లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ ఒడ్డేటి నరేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, తిరుపతి, లక్ష్మణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ప్రధానోపాధ్యా యుడు అంబటి రవీందర్, గ్రామస్థుల ఆదర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు లావణ్య, తిరుపతి రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ మహేశ్వర రెడ్డి, ఉపాధ్యాయుడు సాయిరెడ్డి, లక్ష్మణ్‌లో ఉన్నారు.

గొల్లపల్లి: మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన సుద్దాల స్వరూప మహేష్ జాతీయ కబడ్డీ పురస్కారానికి ఎంపికైంది. యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ తెలంగాణ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాల సందర్భంగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డును హన్మకొండలోని టీఎన్‌జీవో భవన్‌లో అందుకున్నారు.

మెట్‌పల్లి రూరల్: దేశ పాలన కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వేంపేట గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు గన్యారపు శ్రీనివాస్ ఎన్నికైనందున ఆయన శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లాలని, గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమానలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఏవైఎస్ గౌరవ అధ్యక్షుడు మగ్గిడి ప్రసాద్, మ్యాదరి అనిల్‌కుమార్, బింగి శ్రీనివాస్, గోరుమంతుల రమేష్ పాల్గొన్నారు.

మల్యాల : జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు మల్యాల పోలీసులు వాహనాలకు రేడియం స్టిక్కర్లు అతికించారు. జగిత్యాల-కరీంనగర్ మార్గంలోని నూకపల్లి వద్ద ట్రాక్టర్లు, టిప్పర్ల వెనుక వైపు ఎరుపు రంగు రేడియంను ఎస్సై అశోక్, పోలీసులు అతికించారు. రేడియంతో ప్రమాదాలను అరికట్టె అవకాశం ఉంటుందని ప్రతి వాహనంకు తప్పనిసరిగా రేడియం ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు

ఘనంగా దుబ్బ మల్లన్న జాతర

మల్లాపూర్, ఫిబ్రవరి, 5: మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులోని మల్లన్న స్వామి జాతర ఉత్సవాన్ని భక్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉద యం నుంచి ఆలయంలోని స్వామి వారి దర్శనానికి నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోని గ్రామాల నుంచి భక్తులు బారులు తీశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

కోరుట్ల, ఫిబ్రవరి 5: భువనగిరిలో జరిగిన విద్యార్థుల మృతిపై అనుమానాలు ఉన్నాయని, సంబంధింత హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో నిరసన చేపట్టి జా తీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడారు. హాస్టల్‌లోకి ఆటో ఎలా వచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులు ఎన్ని సార్లు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. విద్యార్థుల మృతికి కారకు లైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఏబీవీపీ నాయకులు మ్యాడవేని సునీల్, మాసం వినయ్, రాఘవేంద్ర, మని, గంగాసాగర్ పాల్గొన్నారు.

రెండు రోజులు పత్తి కొనుగోలు కేంద్రం మూసివేత

వెల్గటూర్, ఫిబ్రవరి 5: కొత్తపేట శాతవాహన జిన్నింగ్ మిల్లు పత్తి కొనుగోలు కేంద్రాన్ని రెండు రోజుల పాటు తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లులో పత్తి నిల్వలు విపరీతంగా పేరుక పోవడంతో పాటు మిల్లు మిషనరీ సమస్య తలెత్తడం వలన నేడు మంగళ వారం, రేపు బుధవారం రెండు రోజుల పాటు పత్తి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు.